


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 457 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 7 ఆగస్టు 2025 | వెల : 4/-


# రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాం



- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తాం
- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇండియా కూటమి మద్దతు ఇస్తుంది
- బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగాం.. కానీ ఇవ్వలేదు
- బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

ఢిల్లీ

బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అంత కదం తొక్కారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుకు ధర్నా చేపట్టారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చే వరకు వదలము అని నినదాలు చేశారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి.. రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. ఇంతవరకు రాష్ట్రపతి బిల్లును ఆమోదించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇండియా కూటమి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగాం.. కానీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల - మిగతా3లో



## చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు

- 'గల్వాన్' ఘటన తర్వాత తొలిసారి!
- తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సులో ఆయన పాల్గొననున్నారు.
- ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం



## ఉత్తరాఖండ్ జలప్రళయం..

- 28 మంది కేరళ పర్యాటకుల బృందం గల్లంతు
- ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు
- మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది.



## ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్

- బీసీ ధర్నాపై హరీశ్‌రావు సెటైర్లు
- ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు
- మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదు

హైదరాబాద్

బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. - మిగతా3లో



# రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు

- ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి, మాజీ సీఎంలకు సంబంధించిన ఫొటోలు ఉండడం సర్వసాధారణమైన విషయం
- దానిని అనవసర రాద్ధాంతం చేసే ప్రయత్నాలు మానుకోవాలి
- గతంలో తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను, సదరు పిటిషన్‌నూ సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది

2



## అందువల్లే మోదీ ట్రంప్ వ్యాఖ్యలకు అడ్డు చెప్పట్లేదు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- టారిఫ్‌లపై ట్రంప్ పదేపదే బెదిరింపులకు పాల్పడినా మోదీ మౌనంగా ఉండిపోయారు
- రష్యా చమురు ఒప్పందాల ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయి



## ఏఐతో ఉద్యోగాలు పోవు

- ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనే అంతా ఆందోళన చెందుతున్నారు
- కానీ ఏఐ ప్రస్తుతం జరుగుతున్న పనిని మార్చేసి అందులో నూతనత్వం తీసుకు వస్తుంది
- భవిష్యత్తులో ఏఐ కారణంగా భవిష్యత్తులో మూడు ప్రధాన కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి

# సమస్యల సుడిగండంలో గులాబీ దళపతి?



- ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు.
- పార్టీ పగ్గాలు వారసునికి అప్పగించి దర్జాగా ఫామ్ హౌస్ నుంచి రాజకీయాలు చేయవచ్చని భావించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని ఎలా అధిగమించాలి అనే దీర్ఘాలోచనలో పడిపోయారు.
- ఇలాంటి పరిస్థితుల్లో తన వారిని ఏవిధంగా రక్షించుకోవాలని ఆలోచనలు చుట్టుముట్టి ఆయన్ను మరింత క్రుంగదీసేలా చేస్తున్నాయి.

హైదరాబాద్

ఓటమి పాలైన తర్వాత జరిగిన వరుస పరిణామాలు కేసీఆర్ కు పెద్ద తలనొప్పిగా మారాయి. ఓటమి షాక్ లో నుంచి తేరుకునే లోపే ప్రమాదవశాత్తు పడి కాలు విరగడం, తరువాత లిక్కర్ కేసులో కూతురు కవిత జైలు పాలు కావడం, కొడుకు కేటీఆర్ కార్ రేసు కేసులో, తాను, తన మేనల్లుడు హరీష్ రావు కాళేశ్వరం కేసులో విచారణ ఎదుర్కోవాల్సి రావడం ఒక వంతైతే మరోవైపు ఇంట్లో అంతకలహాలు పార్టీలో లుకలుకలు కేసీఆర్ ను కలవరపెడుతున్నాయి. ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు. పార్టీ పగ్గాలు వారసునికి అప్పగించి దర్జాగా ఫామ్ హౌస్ నుంచి రాజకీయాలు చేయవచ్చని భావించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని ఎలా అధిగమించాలి అనే దీర్ఘాలోచనలో పడిపోయారు. తాజాగా కాళేశ్వరం పై వచ్చిన ఘోష్ కమిషన్ విడుదల చేసిన రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వం ఏ విధంగా చర్యలకు ఉపక్రమిస్తుందనే విషయంలో ఎటుపాలుపోని స్థితిలో ఉన్నట్లు - మిగతా3లో



## ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా

- కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే
- బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుంది
- బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోంది
- కేంద్రమంత్రి బండి సంజయ్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం



## ఎంఎస్ఎంఈ రంగం సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రం

- మధిర నియోజకవర్గంలో రెండు పారిశ్రామిక పార్కులకు ఆర్థిక సహాయం అందించండి
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం
- కేంద్ర మంత్రి జితేంద్ర మాంజిని కలిసి విజ్ఞప్తి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ

తెలంగాణ రాష్ట్రం ఎంఎస్ఎంఈ (మైక్రో, చిన్న మరియు మధ్యతరః పరిశ్రమల)రంగ అభివృద్ధిలో మరో అడుగు ముందుకు వేస్తోంది, రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రెండు కొత్త ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రి జితన్ రామ్ మాంజీ కి వివరించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎం తో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ మల్లు రవి , కలిసి విజ్ఞప్తి చేసి లేఖను అందించారు. ఎంఎస్ఎంఈ రంగం సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రంగా మారుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున, ఖమ్మం జిల్లా మధిర మండలంలోని యెండపల్లి, ఎర్రుపాలెం మండలంలోని రె మిడిచర్ల గ్రామాల్లో - మిగతా3లో

# రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి, మాజీ సీఎంలకు సంబంధించిన ఫొటోలు ఉండడం సర్వసాధారణమైన విషయమని, దానిని అనవసర రాద్ధాంతం చేసే ప్రయత్నాలు మానుకోవాలని సుప్రీం కోర్టు బుధవారం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో గతంలో తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను, సదరు పిటిషన్‌నూ సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది.
'స్టాలిన్ విత్ యూ(ఉంగలదాన్' కార్యక్రమం విషయంలో అన్నాడీఎంకేకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ ప్రకటనల్లో సీఎం ఫొటో, పేరు ఉండడంలో ఎలాంటి అభ్యంతరాలు లేవంటూ బుధవారం స్పష్టం చేసింది. గతంలో మద్రాస్ హైకోర్టు తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పును కొట్టేసింది. అలాగే పిటిషనర్ అయిన అన్నాడీఎంకే సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు వీసీ షణ్ముగంకు రూ.10 లక్షల జరిమానా విధిస్తూ మందలించింది.
మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారణ జరిపిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. సంక్షేమ పథకాల ప్రచారంలో సీఎం ఫొటో వాడడం తప్పేం కాదని స్పష్టం చేసింది. చాలా రాష్ట్రాల్లో ఇది జరుగుతోందని గుర్తు చేసింది. అలాగే గతంలో అన్నాడీఎంకే ప్రభుత్వం కూడా ఇదే తరహాలో పథకాలను కొనసాగించిన తీరుపైనా ప్రశ్నలు గుప్పించింది. ఈ క్రమంలో పిటిషనర్ అన్నాడీఎంకే నేత అయిన షణ్ముగంను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. బతికి ఉన్న వ్యక్తులతో పాటు మాజీ సీఎంలు, పార్టీ నేతలు, పొలిటికల్ పార్టీల పేర్లను సంక్షేమ పథకాలకు పెట్టొద్దని, అందుకు సంబంధించిన ఫొటోలను కూడా వినియోగించవద్దని గతంలో షణ్ముగం పిటిషన్ ఆధారంగానే మద్రాస్ హైకోర్టు తీర్పు వెల్లడించింది. అయితే సుప్రీం కోర్టు మాత్రం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.. "కేవలం ఒక నేతను, ఒక పార్టీనే పిటిషనర్ లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉద్దేశాలు మేం అర్థం చేసుకోగలం. ఒకవేళ రాజకీయ నిధుల దుర్వినియోగంపై గనుక పిటిషనర్ ఆందోళన చెందితే.. ఆ పథకాల విషయంలో ఆయన కోర్టును ఆశ్రయించొచ్చు. కానీ, ఆయన అలా చేయలేదు. పైగా తన అభ్యంతరాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లిన మూడు రోజులకే ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు. అందుకే కింది కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌నూ(ఇంకా విచారణ దశలో ఉంది కాబట్టి) మేమే కొట్టిపారేస్తున్నాం" అని సీజే బెంచ్ వ్యాఖ్యానించింది. వారం లోగా తాము విధించిన ఈ సొమ్మును ప్రభుత్వానికి జమ చేయాలని షణ్ముగాన్ని.. అదే సమయంలో ఆ సొమ్మును పేద ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ పిటిషన్‌కు సంబంధించిన సుప్రీం కోర్టులో డీఎంకే ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ పీఎస్ రామన్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, డాక్టర్ ఏఎం సింఘ్వీలు హాజరయ్యారు. అన్నాడీఎంకే తరఫున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపించారు.






# అందువల్లే మోదీ ట్రంప్ వ్యాఖ్యలకు అడ్డు చెప్పట్లేదు

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్‌పై గణనీయంగా టారిఫ్‌లు పెంచుతానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. వీటిపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఈసందర్భంగా మోదీ చేతులు కట్టేశారంటూ ఎద్దేవా చేశారు. అమెరికాలో అదానీపై విచారణ జరుగుతుంది కాబట్టి.. టారిఫ్‌లపై ట్రంప్ పదేపదే బెదిరింపులకు పాల్పడినా మోదీ మౌనంగా ఉండిపోయారని రాహుల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మోదీ, అదానీ, అంబానీలను ఉద్దేశిస్తూ రష్యా చమురు ఒప్పందాల ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయని వ్యాఖ్యానించారు. మోదీ చేతులు కట్టేశారంటూ విమర్శించారు. రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తుండటంతో భారత్‌పై ట్రంప్ మండిపడుతున్నారు. ఇప్పటికే 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈక్రమంలోనే భారత్ మంచి భాగస్వామి కాదంటూ టారిఫ్‌లను గణనీయంగా పెంచుతానని మరోసారి హెచ్చరికలు చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. అమెరికా కూడా మాస్కో నుంచి దిగుమతులు చేసుకుంటున్న విషయాన్ని గుర్తుచేసింది. రసాయనాలు, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందని దుయ్యబట్టింది. అలాంటప్పుడు భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అసంబద్ధం అని స్పష్టంచేసింది. మరోవైపు.. ట్రంప్ హెచ్చరికలపై మోదీ స్పందించకపోవడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్‌తో మోదీ కౌగిలింతల దౌత్యం కుప్పకూలిందంటూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు.



# ఆ ఓటర్ల వివరాలు వెల్లడించండి: ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే డిలీట్ చేసిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ సిర్ ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఓ కాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారం లోగా రిప్లై నమోదు చేయాలని, ఏడీఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏ విషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. డిలీటైన 65 లక్షల ఓటర్లు మరణించార లేక శాశ్వతంగా ఇండ్లు మారారా.. అన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఏడీఆర్ తన అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికి ఉన్నట్లు నిరూపిస్తే, ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.




# ఉచిత బస్సుల్లో చార్జీల వసూలా..?

**సామాజిక మాధ్యమాల్లో ఓ మహిళ పోస్ట్**

**తమిళనాడు ప్రభుత్వం వివరణ**

అన్నానగర్: తమిళనాడు ప్రభుత్వం 'విడియల్ ప్రయాణం' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా మహిళలు సాధారణ ఛార్జీల సిటీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఈ స్థితిలో మహిళలు ప్రయాణించడానికి ఛార్జీలు లేవని రాసి ఉన్న బస్సు నుంచి డబ్బు తీసుకొని పురుషులకు మహిళలకు టిక్కెట్లు ఇస్తున్నారు. ఇది ఏమిటి? అని ఓ మహిళ తన సోషల్ మీడియా పేజీలో టికెట్‌తో పోస్ట్ చేసింది. తిరుచ్చి నుంచి ముసిరి వరకు పురుషుడికి రూ. 42, ఇద్దరు వ్యక్తులకు రూ. 84 అని అందులో పేర్కొంది. చాలా మంది దీనిని షేర్ చేశారు. కొందరు తమిళనాడు ప్రభుత్వాన్ని కూడా విమర్శించారు. దీని తరువాత, తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ విషయంలో, తమిళనాడు ప్రభుత్వ అధికారిక సోషల్ మీడియా ఖాతా ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫీస్ ఓ పోస్ట్‌ను పోస్ట్ చేసింది. ఆ ఫోటోలో ఉన్న బస్సు విడియాల్ ట్రావెల్ స్కీమ్ కింద ఉన్న బస్సు కాదు. ఇది తిరుచ్చి నుంచి ముసిరికి వెళ్లే %-%4 సబర్బన్ బస్సు (నీలం రంగు). దీనికి ప్రయాణ రుసుము ఉంది. ఎలక్ట్రానిక్ టికెట్‌లో ప్రయాణికుల వివరాలు స్త్రీ అని కాకుండా పురుషుడు అని పేర్కొంటూ బస్సు కండెక్టర్ పొరపాటున టికెట్ జారీ చేశారని బిజినెస్ పార్టనర్‌షిప్ (సేలం సబర్బన్ బస్) డిప్యూటీ మేనేజర్ తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని అని సూచించారు.



## చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు




**దిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సులో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది. చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన 'షాంఘై సహకార సంస్థ' సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో రష్యా మాత్రం భారత్‌కు మద్దతుగా నిలుస్తోంది. ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.జ

## ఉత్తరాఖండ్ జలప్రళయం..



ఉత్తరాఖండ్ జలప్రళయంతో అక్కడికి వెళ్లిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది. వారిలో ఓ దంపతులకు చెందిన బంధువు మీడియాతో మాట్లాడుతూ.. తాను వారితో మాట్లాడి ఒకరోజు గడిచిందన్నారు. తాము మాట్లాడినప్పుడు వారు ఉత్తరకాశీ నుంచి ఉదయం 8.30కు గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆ తర్వాత వారి మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత నుంచి వారితో ఎలాంటి కాంటాక్టు లేదని చెప్పారు. ఫోన్లలో బ్యాటరీ అయిపోయిందా, లేదంటే వారున్నచోట సిగ్నల్ లేదా, మరేదైనా జరిగిందా అనేది అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం.. హరిద్వార్‌కు చెందిన ఓ ట్రావెల్ ఏజెన్సీ 10 రోజులపాటు ఉత్తరాఖండ్ ట్రిప్ ఏర్పాటు చేసింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ధరాలీ కీలకమైన స్టాప్. అదేసమయంలో మంగళవారం అక్కడ భారీగా మెరుపు వరద విరుచుకుపడింది. క్షణాల్లో భవనాలు మట్టి కింద కూరుకుపోయాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. డజన్ల మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి జాడ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## ఏఐతో ఉద్యోగాలు పోవు



**ముంబై :** కృత్రిమ మేధస్సు భవిష్యత్తులో ఉద్యోగాలను కష్టతరం చేస్తుందని చాలా మంది భావిస్తుంటే, ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా మాత్రం దీనిపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏఐ కేవలం ఉద్యోగాలను తీసివేయదని.. బదులుగా పని తీరును పూర్తిగా మెరుగు పరిచి.. సరికొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు. ఈ విషయమై ఆయన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ మార్పుకు అనుగుణంగా మనం సిద్ధంగా ఉండాలని, నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన యువతకు సూచించారు.ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా ఎక్స్ వేదికగా చేసిన తన పోస్ట్‌లో.. ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనే అంతా ఆందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. కానీ ఏఐ ప్రస్తుతం జరుగుతున్న పనిని మార్చేసి అందులో నూతనత్వం తీసుకు వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ కారణంగా భవిష్యత్తులో మూడు ప్రధాన కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని స్పష్టం చేశారు. అందులో ఒకటి ప్రాంప్ట్ ఇంజనీర్, రెండోది ఏఐ ప్రొడక్ట్ మేనేజర్, మూడోది ఏఐ ఎథిక్స్ స్పెషలిస్ట్ అని తెలిపారు. అలాగే కార్యాలయాలు నేటిలా కాకుండా వాటి రూపురేఖలే పూర్తిగా మారిపోయే అవకాశం ఉందన్నారు. స్మార్ట్ వర్క్ చేసేవారు వీటిలో బాగా రాణిస్తారని.. అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రస్తుతం గోయెంకా చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ కావడంతో.. అనేక మంది స్పందిస్తున్నారు. తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. చాలా మంది నెటిజన్లు ఏఐ భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక నెటిజన్.. "ఏఐ ఉద్యోగాలను తగ్గిస్తుందని భయపడటం సరికాదు, అది కొత్త మార్గాలను తెరుస్తుంది" అని పేర్కొన్నారు. మరొకరు ఏఐ వల్ల అన్ని రంగాల్లో ఉత్పాదకత పెరుగుతుందని, తద్వారా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెంది కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని అభిప్రాయపడ్డారు.వెంఛర్ క్యాపిటలిస్ట్ వినోద్ ఖోస్లా లాంటి ప్రముఖులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏఐ ట్యూటర్ల రాకతో సాంప్రదాయ కాలేజ్ డిగ్రీలకు ప్రాముఖ్యత తగ్గుతుందని.. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా విద్య లభిస్తుందని ఆయన అంచనా వేశారు. మొత్తానికి భవిష్యత్ పని ప్రపంచంలో విజయం సాధించాలంటే ఏఐకి అనుగుణంగా మారడం మరియు కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం అత్యంత అవసరం అని ఈ అభిప్రాయాలు స్పష్టం చేస్తున్నాయి.

# సమస్యల సుడిగండంలో గులాబీ దళపతి

-మొదటిపేజీ తరువాయి

కనిపిస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చూపిన దర్పం, ఆర్భాటం ప్రస్తుతం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తన వారిని ఏవిధంగా రక్షించుకోవాలని ఆలోచనలు చుట్టుముట్టి ఆయన్ను మరింత క్రుంగదీసేలా చేస్తున్నాయి. చంద్రబాబుతో విభేదించి తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమాన్ని ఉరక లెత్తించి, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు చేసిన ప్రయత్నాలు, వేసిన ప్రణాళికలు, ఆచరించిన వ్యూహాలు ప్రత్యర్థి పార్టీలో నాయకత్వ లేమితో, అభిప్రాయ బేధాలు రెండోసారి తిరిగి ముఖ్యమంత్రి పదవి వరించేందుకు దోహదం చేశాయి. మొదటి ఐదేళ్లు చక్కగా పాలన అందించిన సర్కార్ రెండో టర్మ్ లో ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది, అదే సమయంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఊహించని రీతిలో అనూహ్య విజయంతో ఒక్కసారిగా కుప్పకూలిన పార్టీని ఏవిధంగా కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అపర చాణక్యుడు, రాజకీయ దురంధరుడు గా పిలువబడే కేసీఆర్ ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. ఒకవైపు ఇంటిపోరు మరోవైపు పార్టీలో చెలరేగుతున్న ధిక్కారస్వరాలతో ఆయన మదన పడిపోతున్నారు ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఏర్పాటుచేసిన ఒక ఉద్యమ పార్టీని ఒంటి చేత్తో నడిపిస్తూ ముందుకు అడుగు ముందుకు వెళ్తూ ఎన్నో జయాపజయాలను మూటగట్టుకుని ఎంతోమంది గొంగళి పురుగులను కౌగిలించుకొని, రాష్ట్ర సాధన ధ్యేయంగా అన్ని పార్టీలతో దాదాపు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని 2010 డిసెంబర్ నవంబర్ 29 నుంచి నవంబర్ 29 ఏకంగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని పది రోజులపాటు రాష్ట్రంలో అన్ని వర్గాలను అన్ని పార్టీల నాయకులను ఏకం చేసి ఉద్యమాన్ని తన వైపుకు నిరంతర ఉద్యమ పోరాటంలో అలుపెరుగని నాయకునిగా పేరు పొందారు. రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థినీ ఊపిరిసల్పకుండా చేసే విద్యను ఔపోసన పట్టిన కేసీఆర్ తన్ను చుట్టుముట్టిన సమస్యలను ఎలా అధిగమిస్తారు అనే విషయమై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ కిం కర్తవ్యం




**నల్గొండ :** సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా, దానిని వ్యతిరేకిస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేయడంతో వార్తలకెక్కుతున్నాడు. గతంలో రేవంత్ రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ట్వీట్ లు మాత్రమే చేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉటంకిస్తూ కోమటిరెడ్డి బ్రదర్ చేసిన ట్వీట్ మళ్లీ చర్చకు దారితీసింది. దానికి కారణాలు ఏమైనా, రేవంత్ రెడ్డిని విమర్శించేందుకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదనే కోపమే అని అంటున్నారు.గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీ లో చేరి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఆయన తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్ లో చేరిన ఆయనకు సమయం అనుకూలించలేదు. పీసీసీ పగ్గాలు రేవంత్ రెడ్డి కి అప్పగించిన తరువాత ఏకంగా అప్పటి ఇంచార్జి కి డబ్బులు ఇచ్చి ఆ పదవి కొనుక్కున్నాడని రేవంత్ పై చేసిన విమర్శ కాంగ్రెస్ పార్టీ లో కలకలం సృష్టించింది. అది మొదలు రేవంత్ రెడ్డిపై విరుచుకు పడడమే పనిగా పెట్టుకొని, ఎన్నికల వరకు రేవంత్ రెడ్డిపై విమర్శల పరంపర కొనసాగించాడు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లుగా రేవంత్ రెడ్డి ఆయన చేసిన విమర్శలను పెద్దగా లెక్కచేయలేదు. తన లక్ష్యం వైపు మాత్రమే దూసుకెళ్లాడు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత సీఎం రేసులో సైతం తాను ఉన్నట్లు రాజ గోపాల్ రెడ్డి ప్రచారం చేసుకున్నారు. అధిష్టానం కూడా తమవైపు చూస్తున్నారని కలలు కన్నాడు. కానీ అందుకు గ్రౌండ్ వర్క్ కూడా చేయని కోమటి బ్రదర్స్ ఆ పదవిని ఆశించడం. తమకు తామే మీడియా లో ప్రొజెక్ట్ చేసుకోవడం వరకే పరిమిత మయ్యారు. కానీ రేవంత్ రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిని చేసిన తరువాత ఒక్కసారిగా ఆ మాయ నుంచి బయటికి వచ్చిన కోమటి బ్రదర్స్ తమ స్థానం ఏంటో తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడ్డ రాజగోపాల్ రెడ్డి కనీసం మంత్రి పదవి కూడా సాధించలేకపోవడం, అందుకు ఏవేవో కారణాలు తనకు తానే ఊహించుకొని, అనుచర గణానికి, స్నేహితులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆయనకు నిత్యం బాకా ఊదే కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులు పదేపదే మంత్రి పదవి విషయంలో ఆయన్ను ప్రశ్నించడం, ఆయన ఏదో ఈక్వేషన్లు చెప్పి తప్పించుకోవడం పరిపాటైంది. అధిష్టానంపై విశ్వాసం అంటూనే, రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం వ్యతిరేక ప్రభావం చూపుతుందని ఆలోచించకోవడంతో ఇంకా ఆయన అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోతున్నాడని అర్థమవుతుంది.ఏదో విధంగా ప్రతిదినం వార్తల్లో ఉండాలనే అలవాటుతో ప్రతీ విషయంపై స్పందించడం కూడా ఆయనకు అవకాశాలను దూరం చేస్తున్నాయని తెలుసుకోలేకపోతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.కోమటిరెడ్డి బ్రదర్స్ ఏవిధంగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై ఎంతవరకు విశ్వాసంలో ఉన్నారు. అధినాయకత్వం విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తున్నారు అనే విషయంలో అధిష్టానం దృష్టిసారించినట్లు తెలుస్తోంది. వీటివల్ల పార్టీకి ఎంత లాభం, ఎంతవరకు నష్టం అనే విషయాలపై ఎప్పటికప్పుడు వారి కార్యకలాపాలను అధిష్టానం బేరీజు వేసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా వారు చేస్తున్న ప్రతీ కామెంట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మునుగోడు అభివృద్ధి కోసం మళ్లీ పదవి త్యాగానికైనా వెనుకాడనని, అవసరమైతే ఉప ఎన్నిక తెస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం చిమిర్యాల గ్రామంలో ఎమ్మె ల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడుతూ.. 'వేల కోట్లు దోచుకునే వాళ్లకే పెద్ద పదవులు కావాలి, నేను అందరిలాగా పైరవీలు చేసి దోచుకునే వాడిని అయితే కాదు.గత ప్రభుత్వంలో 100 మంది ఎమ్మెల్యేలను మునుగోడు ప్రజల కాళ్లకాడికి తీసుకొచ్చిన చరిత్ర నాది. పదవి కంటే నాకు మునుగోడు ప్రజలే ముఖ్యం. నాకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడి, పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల పక్షాన ప్రశ్నించి పదవి త్యాగం చేశా. పదవుల కోసం కాళ్లు పట్టుకునే రకం కాదు. కొందరు మంత్రి పదవి రాలేద ని మాట్లాడుతున్నానని అంటున్నారు.ఒకవేళ పదవి కావాలనుకుంటే ఎల్బీనగర్ నుంచి పోటీ చేసేవాడిని. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే ఇక్కడి నుంచి పోటీ చేశా. పదవుల కోసం నేను ఎవరి ఇంటికి వెళ్లి బతిమలాడే రకం కాదు. నాకు కావాల్సింది ప్రజలు, వారి సంక్షేమమే. ప్రజలు తలదించుకునే పని ఎప్పటికీ చేయను. రాజగోపాల్‌రెడ్డి మా ఎమ్మెల్యే అని మునుగోడు ప్రజలు గర్వంగా తల ఎత్తుకునేలా వ్యవహరిస్తా' అని వ్యాఖ్యనించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గంలో లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ఐదు సబ్‌స్టేషన్లు ప్రారంభించామని, మరో పది సబ్‌స్టేషన్ల కోసం ప్రపోజల్స్ పంపించామని ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉన్నదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంపైనా ఉందన్నారు. ఈ సందర్భంలో మౌనం వహించడం తప్ప గత్యంతరం లేదనే సత్యం తెలుసుకోవాలని ఆయన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు.

# రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్



**హైదరాబాద్ :** రైల్వే.. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ. రోడ్డు మార్గాలు ఉన్నా.. దూరప్రాంత ప్రాయాణాలకు ఎక్కువ మంది ఉపయోగించే రవాణా సాధనం రైలు. పేద, మధ్యతరగతిలోపాటు సంపన్నులు కూడా రైలు ప్రయాణాన్ని సౌకర్యంగా భావిస్తారు. భారత రైల్వే ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఇప్పటికీ రద్దీకి తగినట్లుగా రైలు సౌకర్యాలు అందుబాటులో లేవు. ఏటా వేలాది మంది ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గడిచిన మూడేళ్లలో 1.09 కోట్ల టికెట్లు రద్దయ్యాయి. దీంతో రైల్వే భారీగా ఆదాయం కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం రైలు టికెట్ కన్ఫామ్ కాకపోవడమే. కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకం వైపు పెరిగిన ఆసక్తి రైలు ప్రయాణ డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. అయితే, వెయిటింగ్ లిస్ట్ సమస్య, టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సి వస్తోంది. ఇంత పెద్ద ఎత్తున టికెట్లు రద్దయ్యాయంటే.. దేశంలో రైళ్ల డిమాండ్ ఏమేరకు ఉందో అర్థమవుతుంది.కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలు ప్రకృతి పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. విమాన టికెట్ల ధరలు గణనీయంగా పెరగడంతో రైలు ప్రయాణం సరసమైన ఎంపికగా మారింది. అయితే, సికింద్రాబాద్, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన మార్గాల్లో రైళ్ల సంఖ్య డిమాండ్‌ను తట్టుకోలేకపోతోంది. పండగలు, వేసవి సెలవుల సమయంలో సగటున 400?500 సీట్ల వెయిటింగ్ లిస్ట్ సాధారణమైంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేదా టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వేలో 1.09 కోటి టికెట్లు రద్దయ్యాయి, సగటున ఏటా 36.3 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణానికి దూరమయ్యారు. ఇందులో 66% (72.13 లక్షలు) స్లీపర్ క్లాస్ టికెట్లు, చైర్‌కార్‌లో 1.15 లక్షలు, సెకండ్ సిటింగ్‌లో 4 లక్షల మంది ఉన్నారు. ఈ రద్దులు టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల సంభవిస్తున్నాయి.వందేభారత్, రాజధాని, దురంతో, శతాబ్ది వంటి వేగవంత రైళ్లు ధర ఎక్కువైనప్పటికీ, వేగం, సౌకర్యం కారణంగా డిమాండ్‌లో ఉన్నాయి. సికింద్రాబాద్?విశాఖపట్నం మార్గంలో రెండు వందేభారత్ రైళ్లు ఉన్నప్పటికీ, టికెట్లు త్వరగా అయిపోతున్నాయి. ఈ రైళ్లు పూర్తిగా ఏసీ బోగీలతో నడుస్తున్నప్పటికీ, సామాన్య ప్రయాణికులకు స్లీపర్, సెకండ్ సిటింగ్ వంటి సరసమైన ఎంపికలు ఎక్కువగా అవసరమవుతున్నాయి. ఈ డిమాండ్‌ను తీర్చడానికి రైల్వే శాఖ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. టికెట్ రద్దుల వల్ల దక్షిణ మధ్య రైల్వే గత మూడేళ్లలో రూ.395.03 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ఈ నష్టం అదనపు బోగీలు లేదా రైళ్లను ఏర్పాటు చేయడం ద్వారా నివారించే అవకాశం ఉంది. రద్దు ఛార్జీల రూపంలో రైల్వే రూ.698 కోట్లు సంపాదించినప్పటికీ, ఇది దీర్ఘకాలిక ఆదాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ తరహాలో దేశంలోనూ జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని మోదీ, అమిత్‌షా చెప్పి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**కేంద్రంపై విమర్శలు..**

బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ధర్నా చేస్తున్నా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రిజర్వేషన్లు సాధించుకుంటామని ప్రతిఘటించారు. రిజర్వేషన్లు ముస్లింల కోసం కాదు.. బలహీన వర్గాల కోసం ఆయన స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్

-మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం" అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. "ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం" అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు.

## ఎంఎస్ఎంఈ రంగం
## సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రం

-మొదటిపేజీ తరువాయి

ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం, వరుసగా 85 ఎకరాలు మరియు 60 ఎకరాల్లో ఈ పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికివివరించారు. జాతీయ రహదారి 65 (హైదరాబాద్?విజయవాడ కారిడార్)కు సమీపంలో ఉండటంతో, వీటి భౌగోలిక స్థానం వ్యూహాత్మకంగా ఉంది. సమీప పట్టణాలు, రైల్వే నెట్వర్క్, పోర్టులతో అనుసంధానం ఉందనీ తెలిపారు. ఈ పార్కుల అభివృద్ధి ద్వారా ఆ ప్రాంత యువతకు, ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ పార్కులు వివిధ తయారీ రంగాలకు అనుకూలంగా అభివృద్ధి చేయబడి, కనీసం 5,000 ప్రత్యక్ష మరియు 15,000 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించగలవనే అంచనాలతో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో (మొత్తం 119) చిన్న స్థాయి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలతో కూడిన ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందనీ, ఈ పార్కులు, చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని అందించనున్నాయి అని కేంద్రమంత్రికి తెలిపారు. ఈ ఎంఎస్ఎంఈ పార్కుల్లో హాస్టళ్లు, కిచెన్లు, టాయిలెట్లు, టెస్టింగ్ సెంటర్లు, ఇతర సాధారణ వసతులు ఉంటాయి. వ్యాపార అభివృద్ధి, ఉత్పత్తి ఆవిష్కరణ, మార్కెట్ వ్యూహం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. మహిళా ప్రాధాన్యత గల సంస్థలకు ప్రోత్సాహంగా స్త్రీనిధి పథకం ద్వారా రుణాల మద్దతు కూడా ఇవ్వనున్నామని కేంద్రమంత్రికి వివరించారు. దీని ద్వారా మహిళల ఆధ్వర్యంలోని సంస్థలు బలోపేతం కావడంతోపాటు, జీవనోపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రస్తుతం ఎంఎస్ఎంఈ-అఆఖ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 25 ప్రాజెక్టులను కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ సహకారంతో అమలు చేస్తోంది. వీటిలో ఇండస్ట్రియల్ పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు (అఈఅబ) ఉన్నాయి. ఇవి రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్రం కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ మద్దతుతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పడానికి సంబంధిత పథకాల ద్వారా ఆర్థిక సహాయం కోరుతోంది. ఈ ప్రయోజనాత్మక కార్యక్రమాల ద్వారా భారతదేశం లక్ష్యంగా పెట్టుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ రాష్ట్రం కీలక భాగస్వామిగా నిలుస్తుందనే నమ్మకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి ఎదుట వ్యక్తం చేశారు.

## ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా



**హైదరాబాద్:** ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే అని విమర్శించారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుందన్నారు. బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్ధతు కరవైందని ఎద్దేవా చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేశారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? చెప్పాలన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా అన్నారు. ఎంతమంది బీసీలకు ఎంపీ సీట్లు ఇచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నించారు. మీరా.. బీసీల గురించి మాకు నీతులు చెప్పేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత భాజపాదేనన్నారు. 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత భాజపాకే దక్కుతుందన్నారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్.. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కనుమరుగవడం తథ్యమని హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజ రెడ్డిని కలిసిన అమెరికా చదువుకు ఎంపికైన విద్యార్థులు



**రాజేంద్రనగర్,ఆగస్టు06(సూర్యరేఖ)**అమెరికాలోని అలబామ రాష్ట్రంలో ఉన్న ఆబర్న్ విశ్వవిద్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి ఫండింగ్ తో పంపిస్తున్న ఉద్యాన విద్యార్థులు బుధవారం ములుగులోని వర్సిటీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల నుంచి ఎస్.రేచల్,వనపర్తి జిల్లా మోచేర్లలోని ఉద్యాన కళాశాల నుండి హర్షిత మారు అనే ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ఆబర్న్ విశ్వవిద్యాల యంలో ఎంఎస్సీ హార్టికల్చర్‌లో విద్యను అభ్యసించడానికి ఎంపికయ్యారు. రెండు సంవత్సరాలపాటు అమెరికాలో చదివే విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ద్వారా పూర్తిస్థాయి ట్యూషన్ ఫీజు,లివింగ్ అయ్యే ఖర్చులు,మెడికల్ ఇన్సూరెన్స్, ఇతర అలవెన్స్ సైతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుంది.ఒక్కో విద్యార్థికి సుమారు రూ.55 లక్షలు మేర రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది.ఆగస్టు 12వ తేదీన విద్యార్థులు అమెరికాకు బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజి రెడ్డి మాట్లాడుతూ....ఉద్యాన విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆధునిక ప్రయోగశాల, బోధనాక్షేత్రాలు,ఆధునిక బోధన జరుగుతుందని తెలిపారు. ఉద్యాన విద్యను అభ్యసించిన విద్యార్థులకు విదేశాల్లో బంగారు భవిష్యత్తు ఉందని తెలిపారు. విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వర్సిటీ కులపతికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ జే.చీన రిజిస్టర్ డాక్టర్ భగవాన్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ శ్రీనివాసన్, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్ మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రొఫెసర్లు,వర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు06(సూర్యరేఖ)** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ పూలు అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.తెలంగాణ ఉద్యమం విజయవంతమై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి జయశంకర్ సార్ కారణమని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు.అటువంటి నిస్వార్ధ, నిజాయితీపరుడైన జయశంకర్ సార్ పేరుని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు.జయశంకర్ సార్ ఆశయాలని కొనసాగించడానికి అందరూ కృషి చేయాలని రిజిస్ట్రార్ పిలుపునిచ్చారు. జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన అవిరామ కృషిని విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి, సీడ్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ సెంటర్ డైరెక్టర్ మరియు విశ్వవిద్యాలయం బిసి సెల్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సిహెచ్.దామోదర రాజు,ఇతరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని జయశంకర్ సార్ కి ఘనంగా నివాళులు అర్పించారు.జయశంకర్ సార్ అమర్ రహే అని నినాదాలు ఇచ్చారు.

## నలకదొడ్డి. దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది

**కర్నూలు :** నలకదొడ్డి దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 14 వరకు ఇవ్వడం జరిగింది రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది గా తెలియజేయడమైనది అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరి పంట నమోదు చేసుకోవాలి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉన్నది కావున అందరూ రైతులు కావలసినవారు ఉపయోగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు పత్తి కంది ఆముదం వేరుశనగ జొన్న సజ్జ రాగి కుర్ర ఉల్లి టమాట మొదలగు పంటలను సాగు చేయడం జరిగినది పత్తి పంట పొలాల లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు పచ్చ దోమ తెల్ల దోమ మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు ఎకరానికి పసుపు నీలిరంగు బట్టలను అజయ్ 20 నుంచి 30 అమర్చుకోవాలి దీనివలన పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును లేదా పత్తి పంటలో ఎకరంనకు 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలను అమర్చుకోవాలిపత్తి పంటలో పచ్చ దోమ రెక్కలతో పిల్ల దోమ రెక్కలు లేకుండా ఆకుపచ్చ రంగులో ఉంటాయి పెద్ద దోమ ముందు రెక్కలు నల్లటి మచ్చగా ఉంటుంది పెద్ద దోమలు అడ్డంగా నడుస్తూ ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పిలుస్తూ ఉంటున్నాయి ఇవి ఆశించిన మొక్కల ఆకులు చివర పసుపు పచ్చగా మారి క్రమేపి ఎర్రగబడి చివరకు ఆకులు ముడుచుకుపోతాయని చెప్పడం జరిగింది పచ్చ దోమ ఎక్కువైతే పైరులు పెరుగుదల క్షీణించి మొక్కలు రాక దిగుబడి తగ్గుతుంది దీని నివారణకి ఆస్పెట్ 1.5 గ్రాములు లేదా ఇమిడా క్లోప్రేడ్ 0.3 గ్రాములు లేదా టయామితాక్సిన్ 0.3 గ్రాములు లేదా ఫ్లోనికామైడ్ 0.3 గ్రాములు లేదా పెన్యంతురాన్ 1.25 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

## బాసం రాజుశెట్టి కుటుంబానికి అండగా స్నేహితులు

**రాజు కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల రూపాయల బ్యాంకు బాండ్స్ అందజేసిన స్నేహితులు**

**రాజు కొడుకు 4,5 తరగతి చదువులకు పూర్తి బాధ్యత**

**29 వేలతో రెండు సంవత్సరాలు కుటుంబానికి హెల్త్ పాలసీ సర్టిఫికెట్**



**చేగుంట,ఆగస్టు06(సూర్యరేఖ) :** చేగుంట గ్రామానికి చెందిన భాసం రాజు శెట్టి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతుగా రూ.2 లక్షల రూపాయల బ్యాంక్ బాండు పత్రాలను,రెండు సంవత్సరాలకు సంబంధించిన హెల్త్ పాలసీకి రూ.29 వేలు,రాజు కూతురు చదువు కోసం 4,5తరగతిలకు ఫీజు పూర్తి బాధ్యత తీసుకుంటామని రాజు స్నేహితులు తెలిపారు.తన మధ్యలో ఉన్న రాజు అకాల మరణం తమను ఎంతో బాధ కలిగించిందని అతని కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో 1991-92 స్నేహితులందరం కలిసి తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి,దాసోజి కృష్ణ గడ్డమీది సిద్ధిరాములు చాకలి శంకర్ అయిత అరవింద్ చందా రమేష్ తడుపునూరి మహేష్,పాల వేణు,గందె ప్రశాంత్,ఏఎన్ఎం నాగమణి కూన సంతోష్,కాచం పూర్ణచందర్,కిరాణం సిద్ధిరాములు,గీతాంజలి సిద్ధిరాములు లుక్క సంతోష్,బిక్షపతి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలతో రైతుల నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొలుగు నాగేందర్ రెడ్డి



**చేగుంట,ఆగస్టు06 (సూర్యరేఖ) :** విద్యుత్ కోతలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డీ విరుస్తుందని బీజేపీ మాసాయిపేట మండల అధ్యక్షుడు మొలుగు నాగేందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణలోని రైతాంగానికి తీరని అన్యాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం రైతులకు కరెంటు విషయంలో తీరని అన్యాయం చేసిందని,బీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో 18 గంటల కరెంటు వస్తే ప్రజా పరిపాలన అని చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు 15 గంటల విద్యుత్ సౌకర్యం దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం వర్షాకాలం నాట్లు వేసే సమయం కాబట్టి రైతన్నలకు కరెంటు లేదా వర్షాలే ఆసరా అసలే అరకోర వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతన్నను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కోతలతో తీరని అన్యాయం చేస్తుందని,ఆరు గ్యారంటీలు అద్భుత పాలన అని అరిచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వాన్ని నిలదీయడమే సబితా ఇంద్రారెడ్డి చేసిన తప్పా.?

**సబితరెడ్డిపై అనుచితంగా,అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలి..**

**కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు,రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదు..**

**ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడతాం..**

**మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,ఆగస్టు06 (సూర్యరేఖ)** మొట్ట మొదటి మహిళా హెూంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా ఎమ్మెల్యేల పట్ల ఇంత కర్కశంగా అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబితా ఇంద్రారెడ్డి చేసిన తప్పా.? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమని ఎస్.వెంకటేష్ మండిపడ్డారు.సబితపై అనుచితంగా అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలిని హెూంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు,రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు.మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటాం.. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హెచ్చరించారు.

## అంతర్జాతీయ సదస్సుకు బోడ ధర్మేందర్ ఎంపిక..



**మంచిర్యాల,ఆగస్టు06(సూర్యరేఖ)** ఈ నెల 14న వియత్నంలో నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు మంచిర్యాల పట్టణ వాసి బోడ ధర్మేందర్ ఎంపికయ్యారు.మంచిర్యాల బ్రాంచ్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అత్యుత్తమ బిజినెస్ చేసినందుకు గాను ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సదస్సుకు బోడ ధర్మేందర్ ఎంపికైనట్లు బ్రాంచ్ మేనేజర్ ఎన్ యాదగిరి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మంచిర్యాల బ్రాంచ్ లో బ్రాంచ్ మేనేజర్ యాదగిరిరెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ పల్లపు లక్ష్మి నర్సయ్య,లు ధర్మేందర్ ను ఘనంగా సన్మానించి వియత్నంకు వెళ్లేందుకు ధ్రువ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలకు గాను అరుదైన గౌరవం దక్కడంతో పలువురు బోడ ధర్మేందర్ ను పలువురు అభినందించారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**- ధర్నాలో పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**కౌల్చారం,ఆగస్టు06 (సూర్యరేఖ):** రైతులు పండించినసన్న వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ ఇవ్వనందుకు నిరసనగా నేడు 11 గంటలకు మెదక్ కలెక్టరేట్ ముందు బొనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూధర్నా చేయడం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. ధర్నాలో పాల్గొనడానికి మాజీ మంత్రి సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు,మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ధర్నాలో పాల్గొనడానికి గ్రామాలవారీగా రైతులు తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోరుతున్నారు.

## నేతకానిలను రాజకీయంగా,సామాజికంగా అణగ దొక్కుతున్నారు

**నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని**



**మంచిర్యాల,ఆగస్టు06 (సూర్యరేఖ)** నేతకానిలను సామాజికంగా రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కుతున్నారని నేతకాని మహర్ కులస్తులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ పిలుపునిచ్చారు.రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ నేతకానీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సునార్కర్ రాంబాబు నేతకాని,రాష్ట్ర ఉపాధ్యక్షులు కలాలీ నరసయ్య కామెర ప్రకాష్,నేతకాని యువజన రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి యువరాజ్ తదితరులు హాజరై,కమిటీలో నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ మాట్లాడుతూ. ప్రభుత్వాలు మారిన నేతకాని మహర్ కులస్తుల బతుకులు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేక కార్పొరేషన్ హామీ హామీగానే మిగిలిందని,కుల వర్గీకరణలో నేతకానీ సమాజానికి తీవ్ర అన్యాయం చేశారని,మా నేతకాని సమాజానికి అభివృద్ధి చెందాలన్న సంక్షేమ ఫలాలు అందాలన్నా ప్రత్యేక కేటగిరీని కల్పించాలని అప్పుడే మా నేతకాని కులానికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.త్వరలో రాష్ట్ర,జిల్లా,మండల కమిటీల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పొలాల అమావాస్య పండుగను నేతకానిలు ఘనంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా నేతకానీ కులస్తులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ 4వ వార్డులో ఆర్డీఓ రమాదేవి పర్యవేక్షణ





**రామాయంపేట,ఆగస్టు 06(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామాయంపేట మున్సిపల్ పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక శుభ్రత కార్యక్రమం (శానిటేషన్ స్పెషల్ డ్రైవ్)లో భాగంగా బుధవారం నాలుగవ వార్డులో కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) రమాదేవి తహసిల్దార్ టి. రజనీకుమారి మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్,లు వార్డులో పర్యటించారు.వారు మురికి కాలువల శుభ్రత మిషన్ భగీరథ నీటి సరఫరా విద్యుత్ దీపాల నిర్వహణ,దోమల నివారణకు చేపడుతున్న ఫాగింగ్ కార్యకలాపాలు పచ్చదనం మరియు పరిశుభ్రతపై అధికారుల చర్యలను పరిశీలించారు. పనుల్లో ఏ ఒక్కరు నిర్లక్ష్యం చూపకుండా సమర్థవంతంగా చేపట్టాలని ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్,వార్డు అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు..



**నిజాంపేట,ఆగస్టు06(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసీంపూర్ తాండ గ్రామంలో జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,సహకారంతో 10 విద్యుత్ స్తంభాలు మంజూరు చేయడం జరిగిందని మండల యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్ అన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్నటువంటి సేవలాల్ మహారాజ్ ఆలయానికి ఎమ్మెల్యే విద్యుత్ స్తంభాలకు కృషి చేసినందుకు తండా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గోపాల్ ఉపాధ్యక్షులు రాజు రమేష్ సేవా,వికాస్ మంగ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రెండేళ్ల బాలుడు మృతి..



**నిజాంపేట,ఆగస్టు6(సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ మేరకు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...నిజాంపేట,కు చెందిన పంజా ప్రశాంత్ అతని భార్య రేఖ,కుమారుడు శశివర్ధన్ (2) బైక్ పై కామారెడ్డి జిల్లా బిక్నూర్ నుండి నిజాంపేటకు వస్తున్న క్రమంలో పెద్ద మల్లారెడ్డి వద్ద బైక్ గుంతలో పడడంతో బాలుడు ఎగిరిపోయి కిందపడడంతో తలకి గాయాలై మృతి చెందాడు.మూడు సంవత్సరాల క్రితం ఆడబిడ్డ పుట్టి మరణించడం. అంతలోనే రెండేళ్ల బాలుడు మరణించడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## విద్యార్థి సేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ,ఎంసీఏ కోర్సుల ప్రవేశపెట్టాలని డిమాండ్**



**కామారెడ్డి,ఆగస్టు06(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ,ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇప్పటికే అన్ని సదుపాయాలు ఉన్నా ఇంకా పీజీ కోర్సులు అందుబాటులో లేవని ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఎంబీఏ ఎంసీఏ కోర్సులను ప్రారంభించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే,నేటి పోటీ ప్రపంచంలో మేనేజ్మెంట్ (ఎంబీఏ),కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. పేద,మధ్యతరగతి విద్యార్థులు పెద్ద నగరాలకు వెళ్లి చదవలేని పరిస్థితిలో ఉన్నందున,కామారెడ్డి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఎంబీఏ,ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కోరారు.అదే విధంగా,విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ వెంటనే స్పందించాలని,పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు టి.కే. శివప్రసాద్ శేఖర్,వెంకటేష్,రాహుల్,అంజి,దేవిక,శరణ్య రమ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పారిశుద్ధ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో రాజిరెడ్డి





**నిజాంపేట,ఆగస్టు6(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం గ్రామంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా బుధవారం మండల ఎంపిడిఓ రాజిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.గ్రామంలో జరుగుతున్న డ్రైడే పనులను పర్యవేక్షించి నీటి నిల్వలు ఉన్న చోట దోమల లార్వాలు పెరగకుండా ప్రతి వారానికి ఒకసారి నీటి తొట్టెలు శుభ్రం చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు.వర్ష కాలం దృష్ట్య వ్యాధులు రాకుండా గ్రామంలో మురికి కాలువల వెంబడి మాలతియాన్ పౌడర్ ను చల్లించుట జరుగుతున్నదని అలాగే గడ్డి మందును కూడా స్ప్రే చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,అంగన్వాడీ టీచర్ స్వప్న ఆశ వర్కర్ స్వప్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగ్లోత్ దేవేందర్ మహిళా సంఘం సభ్యులు జ్యోతి రజిత మానస తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి



**నిజాంపేట,ఆగస్టు06(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి, తిప్పనగుల్ల,కాసింపూర్ తాండ గ్రామాలలో బుధవారం మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి సోమలింగరెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు వర్షాధారిత మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని ఎదుర్కొంటుంది. ప్రస్తుతం పంటపూత మరియు కంకి దశలో ఉన్నాయని,ఈ దశలో పంట నీటి ఎద్దడికి గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.నీటి ఎద్దడి పంట దిగుబడులపై గమనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.గనుక సహచర నీటి లభ్యత గల రైతులు సహకారం తీసుకొని పంటకు నీటి సరఫరా ప్రణాళికలను చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు జీడి నారాగౌడ్,దుర్గాప్రసాద్,తదితరులు ఉన్నారు.

## మహనీయులు గద్దర్,ప్రొఫెసర్ జయశంకర్,కు ఘన నివాళులు..



**నిజాంపేట,ఆగస్టు06(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమ్మాట బాబు,ఆధ్వర్యంలో మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి,ని అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్,ప్రజా యుద్ధనౌక గద్దర్,తెలంగాణ రాష్ట్రం కోసం వారు చేసిన త్యాగాలు మర్చిపోలేని వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్, ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఇన్చార్జ్ భూంపల్లి భీమ్ రావు,కాంగ్రెస్ నాయకులు చల్మేటి శివప్రసాద్,అందే స్వామి భూపతిరెడ్డి,భాను, మురళి,సందీప్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఈవీ బైక్ షోరూం ప్రారంభించిన దేవర శ్రీనివాస్.



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు06(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్లగడ్డ కబ్బడ్డి స్టేడియం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఈవీ బైక్ షోరూంను భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు.

## జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నియోజకవర్గంలోని విద్యార్థులకు బిటెక్ సీట్లు, ఫీజు రాయితీపై చర్చించిన ఎమ్మెల్యే**





**ఉప్పల్,ఆగస్టు06(సూర్యరేఖ)** ఇటీవల ప్రమాదానికి గురై,శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం పరామర్శించడం జరిగింది.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు విద్యార్థులకు బి.టెక్ సీట్లు, అలాగే ఫీజులో రాయితీ కోసం అడగడం జరిగింది.సానుకూలంగా స్పందించిన జనగామ ఎమ్మెల్యే తప్పకుండా చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేఖర్,ఉప్పల్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు,నిరంజనాచారి,రామ్ రెడ్డి,బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకే చెందాలి



**ఉమామహేందర్**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 06(సూర్యరేఖ)** న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా అసలైన ఉద్దేశ్యం బీసీల హక్కుల పరిరక్షణ కాదని,12 శతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించొద్దని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమామహేందర్ అన్నారు.ఈ సందర్భంగా జియ్యాగూడ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బొహిని దర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉమామహేందర్ మాట్లాడుతూ. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని,తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని,ఇప్పుడు మాటమార్చి 42శాతం బీసీ రిజర్వేషన్లల్లో 12శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చేర్చడం బీసీలను పూర్తిగా మోసంచేసినట్టేనని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో బీసీలను అణగదొక్కడమే కాంగ్రెస్ పన్నాగమని పేర్కొన్నారు.మైనారిటీ ఓట్ల కోసమే ముస్లిం డిక్లరేషన్ అమలు చేయాలను కుంటోందని బీసీలను ఘోరంగా మోసం చేస్తోంద న్నారు.50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసిని ప్రధాని చేసారా?, ఉమ్మడి ఏపీ, తెలంగాణా లో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?,రాష్ట్ర కేబినెట్ లో,నామినేటెడ్ పదవులను ఎంతమంది చీసీలకు ఇచ్చారో చర్చిద్దామా అని ఉమామహేందర్ ముఖ్య మంత్రికి సవాల్ విసిరారు.కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,చిత్తశుద్ధి ఉంటె అసెంబ్లీ లో బిల్లు పెట్టి పాస్ చేయించి,కేంద్రానికి పంపాల ని, అప్పుడు మేముసైతం మద్దత్తు ఇస్తామన్నారు. బీజేపీ కి చిత్తశుద్ధి ఉనందుకే కేంద్రంలో బీసీ బోర్డు,బీసీ కమిషన్,లను ఏర్పాటు చేసిందని,బీసీ మంత్రులు అయ్యారని అన్నారు.కాంగ్రెస్ అప్పుడు ఇప్పుడూ బీసీలకు వ్యతిరేకియని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీల బండారం ప్రజల ముందు ఉంచి కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్,కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు,భాజపా అనుబంధ ఎస్సి మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు రాజేందర్ కుమార్ దేగన్,జియాగూడ డివిజన్ కార్యవర్గసభ్యులు మనీష్ జైన్,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి





**సత్యనగర్ కాలనీలో రూ.కోటి 50 లక్షలతో పనుల పరిశీలన..**
**కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు06(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.సత్యానగర్ కాలనీలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి 50లక్షల నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు. ఉప్పల్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందము ల రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.8 కోట్లతో సూపర్ సక్కర్ అనే యంత్రంతో పూడికతీత పనులను చేపట్టామని ఈ సందర్భంగా రజితాప రమేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా పనులను ఉప్పల్ డివిజన్‌లోనే చేపట్టి న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటేపల్లి విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ ముదిరా జ్ జనరల్ సెక్రటరీ పోగుల సంజీవ్ రెడ్డి ట్రెజర ర్ శివ కుమార్ కుశంగళ వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ మోహన్ చంద్రశేఖర్,శివరామ్, బీరప్ప భాను రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ అంజన్న లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ,భాస్కర్ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కంకణ బద్ధుడై పార్టీ కోసం పని పనిచేయాలి



**కామారెడ్డి,ఆగస్టు06(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణం 15వ వార్డులో బిజెపి ఇంచార్జ్ సబ్బని ప్రవీణ్ ఆధ్వర్యంలో 266 బూత్ అధ్యక్షులు గడ్డం సంతోష్,264 అధ్యక్షులు జడల రాజశేఖర్ ల ఆధ్వర్యంలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు గడ్డం సంతోష్ జడల రాజశేఖర్,15వ వార్డు బిజెపి ఇంచార్జ్ సబ్బని ప్రవీణ్,లు మాట్లాడుతూ...బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 15 వ వార్డులో ప్రధాని నరేంద్రమోదీ పాలనలో సాధించిన ప్రగతిని చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు,నెరవేర్చని హామీలపై కరపత్రాలు స్టిక్కర్,ల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీలో బూత్ అధ్యక్షులే కీలకం అని అన్నారు.దేశంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ పార్టీ అవతరించిందని అన్నారు.రాష్ట్రంలో 40 లక్షల సభ్యత్వాలు చేసి దేశంలో ముందంజలో ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో 2029లో ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. సబ్బండ వర్గాలు బీజేపీ పార్టీకి అనుగుణంగా పని చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి కార్యకర్త కంకణబద్దుడై పార్టీ గెలుపు కోసం పని చేయాలని ఈత బోధ చేశారు.యువత రాజకీయాల్లోకి వచ్చి పెను మార్పులు చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు 15వ వార్డ్ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతాం..

**గడప గడపకు కరపత్రాలను అందించిన బిజెపి నాయకులు**



**నిజాంపేట,ఆగస్టు06(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని ఎండగడుతూ నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్తూ గడపగడపకు కరపత్రాలను అందించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ..మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి నాయకులను గెలిపించుకుంటామని నరేంద్రమోడీకి గిఫ్ట్ గా అందిస్తామని వారు దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి ఉపాధ్యక్షు డు సిద్ధరామరెడ్డి ప్రశాంత్ గౌడ్ మహేష్ గరుగుల సుధాకర్, జాలపోచ య్య,రమేష్,సందీప్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన బిసి డిక్లరేషన్ ధర్నాలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.



**కామారెడ్డి,ఆగస్టు06(సూర్యరేఖ)** దిల్లీలో జంతర్ మంతర్ వద్ద బుధవారం జరిగిన బిసి డిక్లరేషన్ ధర్నాలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ..రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించారన్నారు.బిజెపి మోసాన్ని దేశానికి తెలియజేసేందుకు బిసి రిజర్వేషన్ను అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన ధర్నా అని తెలిపారు. ఈ బీసీ రిజర్వేషన్ అనేది మతాలకు అనుగుణంగా కాకుండా మైనార్టీలో వెనుకబడిన వారికి మాత్రమే వర్తింప చేసే విధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ కు పోరాడుతున్న నాయకులకు ప్రత్యేకంగా రాహుల్ గాంధీ,మల్లికార్జున కార్గే,రేవంత్ రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్,లకు ధన్యవాదాలు తెలిపారు

## ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 06(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ శారదానగర్ కాలనీ జ్యోతిరావు పూలే కూడలి వద్ద బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కొల్లూరు అనిల్ కుమార్ అధ్యక్షతన,బీసీ ఐక్య వేదిక, విశ్వకర్మ సేవా సంఘం సంయుక్తముగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు పద్మ చారి,అతిథిగా బీసీ ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు అడికీ మల్లికార్జున్,సలహాదారులు ప్రొఫెసర్ నన్న నర్సింగ్ దాస్,ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్,లు హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక నాయకులు పంబి శ్రీనివాస్,పురుషోత్తం సింగ్,మోహన్,వెంకటేష్,శంకర్,జింక కృష్ణ రంగరేజ్ నర్సింగ్,రాకేష్ కుమార్,విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు నరహరి చారి,ఉపాధ్యక్షులు జాఫర్ గడ్డ దేవేందర్ చారి,కార్యదర్శి అనిల్ చారి అనంత చారి,కమిటీ సభ్యులు శ్రీనివాస చారి,రామకృష్ణ చారి యశ్వంత్ చారి,పల్లె పాండు,నాగరాజు,ప్రభు పూజారి,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఉప్పల్ ముదిరాజ్ స్మశానవాటిక, శాంతినగర్ కమ్యూనిటీ హాల్ రూ. 56 లక్షల నిధులు మంజూరు





**కమ్యూనిటీ హాల్,గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు 06(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ ముదిరాజ్ స్మశానవాటికకు శాంతినగర్ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.15 లక్షలు,ముదిరాజ్ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.31 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు. ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు,శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,లు నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ శాంతినగర్ కమ్యూనిటీ హాల్,ముదిరాజ్ శ్మశానవాటిక కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మహంకాళి కృష్ణ,ఈగ అంజయ్య ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్,ఈగ సంతోష్ రాపాక నర్సింగ్,ఈగ బాబు,తలారి వెంకటేష్ ఈగ రాజేష్ ,మహంకాళి రాజు,తలారి జహంగీర్ తలారి విజయ్,కుక్కల విజయ్,తలారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించిన మహనీయుడు డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్





## ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలే మా మార్గదర్శకం.. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్,ఆగస్టు06 (సూర్యరేఖ)** జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఘన నివాళులు అర్పించారు. చిల్కానగర్ చౌరస్తాలో విశ్వ బ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు అసమానతలను ఎత్తిచూపుతూ తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదని స్పష్టం చేశారు.సమస్త వనరుల సిరుల మాగాణమైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని ఆశించిన మహోన్నతుడని అన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కి మార్గదర్శిగా.. సమస్త తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయమని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను డా.జయశంకర్ దేశం మొత్తం ముందుంచిన మహోన్నతుడని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే ఆయనకు మనము అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,ప్రతాపరెడ్డి,జనార్ధన్ రెడ్డి, బలరాం మేడ్చల్ జిల్లా సంఘం అధ్యక్షులు కృష్ణమాచారి చిల్కానగర్ సంఘం అధ్యక్షులు సీతారామచారి,అశోక్ చారి,ఎండి షఫీ,సదానంద్ చారి సీతారామచారి నరసింహచారి లక్ష్మీనారాయణచారి నరసింహచారి రాజయ్యచారి బాలచారి,ధనంజయ్ చారి,అశోక్ ముదిరాజ్, పాండుచారి బ్రహ్మచారి వీరాచారి తిప్పరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ లో ఘనంగా విద్యార్థుల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం






**ఉప్పల్,ఆగస్టు06(సూర్యరేఖ)** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థుల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లెఫ్టినెంట్ కల్నల్ జిజేష్ కె.పి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతల పట్ల నిబద్ధత,నాయకత్వ గుణాలు విద్యార్థుల భవిష్యత్తును మెరిపిస్తాయని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కాలేజ్ కారస్పాండెంట్ రెవ్.బ్రదర్ అరుణ్ ప్రకాష్, డైరెక్టర్ రెవ్,బ్రదర్ జాన్, ప్రిన్సిపాల్ జయంతిరెడ్డి లు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వారి ప్రేరణాత్మక మాటలు అందరిని ఉత్తేజితం చేశాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్,ఇతర విద్యార్థుల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు.వారంతా నియమిత ప్రమాణం ద్వారా కాలేజీ ప్రగతికి కృషి చేస్తామన్న నిబద్ధతను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

## ఢిల్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు..



**ఉప్పల్,ఆగస్టు 06 (సూర్యరేఖ)** ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడిబోయిన గిరిబాబు,నాయకులు బోరంపేట కృష్ణ,సుర్వి మురళి గౌడ్,లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఢిల్లీలో కొనసాగుతున్న 42 శాతం రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకే తాము ఢిల్లీ వచ్చినట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అగ్ర నాయకులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ కార్యక్రమాల్ని విజయవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

## రక్షాబంధన,స్వాతంత్ర్య దినోత్సవ,విద్యార్థులకు పురస్కారాల అందజేత కరదీపిక ఆవిష్కరణ..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు06(సూర్యరేఖ)** సాహుకారి కార్వాన్ లోని మార్కండేయ భవనంలో కార్వాన్ పద్మశాలి సంఘం,కార్వాన్ పద్మశాలి యువజన సంఘం,కార్వాన్ పద్మశాలి మహిళా సంఘం సంయుక్తంగా శ్రీశివమార్కండేయ స్వామి దేవాలయంలో ఈ నెల 9వ తేది శనివారం సామూహిక శ్రావణి ఉపాకర్మ,గాయిత్రి ధారణ,రక్షాబంధన మహోత్సవ వేడుకలు,15వ తేది శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు అందజేయు కార్యక్రమాల కరదీపిక ఆవిష్కరణ కార్యక్రమం కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉత్తరపల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ పద్మశాలి యువజన సంఘం ఆద్యక్షులు గంజి రఘునాథ్,జల్ద జితేందర్,యస్.గోపాల్,దూస రాజు జూలూరి మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో టీపీసీసీతో కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్



**ఉప్పల్,ఆగస్టు06(సూర్యరేఖ)** ఢిల్లీలో టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్,ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన యువకుడు

**అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు06 (సూర్యరేఖ)** తన కున్న అభిరుచి,ఉత్సహంతో ఓ యువకుడు కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాడు. నాచారానికి చెందిన మనీష్ యాదవ్,సౌత్ ఆఫ్రికాలోని టాంజానియ దేశంలోని కిలిమంచారో పర్వతన్ని అధిరోహించి జౌర అనిపించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భవిష్యత్లో మిగిలిన ఎత్తైన పర్వతాలను అధిరోహిస్తానన్నారు. బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారుడు వేముల చిన్న





**ఉప్పల్,ఆగస్టు06(సూర్యరేఖ)** నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల హృదయాలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేముల చిన్న మాట్లాడుతూ. జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. సిద్ధాంతకర్త జయశంకర్ సార్ ఆశించిన తెలంగాణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గోపు సదనంద్ వేముల చిన్న,సంపత్ రావు శివ గుప్తా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు






**ఉప్పల్,ఆగస్టు06 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం సామాజికశాస్త్రాలు తెలుగు విభాగం తరపున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, అధ్యాపకులు వారి చిత్రపటానికి పుష్పమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసి ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ సిద్ధాంతకర్తగా నిలిచిపోయిన ఆచార్యులు శ్రీకొత్తపల్లి జయశంకర్ సార్ అని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కీర్తించారు. ప్రజా గాయకుడు,విప్లవ గీతరచయిత, తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థులు హేమలత (బికాం)లక్ష్మి (బిఏ) బి.సాయి (బిఏ) వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,అధ్యాపకులు డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్ ఎన్ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ డా.సిహెచ్ సత్యనారాయణ డా.జి.తిరుపతయ్య కె.గీత డా.ఎస్ యమునా రాణి, డా.వి.శ్రీనివాసరావు డా.ఆర్ చంద్ర సాగర్, డా.పి.వెంకటేశ్వర్లు ప్రవంతి విజయలక్ష్మి అనూష తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలు..



**బెల్లంపల్లి,ఆగస్టు06(సూర్యరేఖ)** ప్రజలను పాలకవర్గాల దోపిడీ,దౌర్జన్యాలపై చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ ఎనలేనిపాత్ర పోషించారని టిఎన్ టియుసి నాయకులు మనిరామ్ సింగ్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువతరాన్ని విప్లవోద్యమం వైపు నడిపించడంలో గద్దర్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం చేశాయనిఅన్నారు. తెలంగాణ సాధనలో ఆయన ఆట,మాట,పాట ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పలువురు ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘంనాయకులు నీరటి రాజన్న ఐఎఫ్ టి యు నాయకులు ఎండి.చాంద్ పాషా టియుసి ఐనా యకులు గోగర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ప్రాణాలు పోతున్న ప్లేట్ లెట్స్ మిషన్ ను ప్రారంభించరా..?



రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి,ఆగస్టు 06(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న బాధితుల కోసం రూ.40 లక్షలతో సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ సపరేషన్ మిషన్ తీసుకురావడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. దానిని ఇప్పటివరకు ఉపయోగించడం లేదని,ఈ సపరేషన్ కు కావలసిన కిట్స్ లేకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే డెంగ్యూ వ్యాధి బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...40 లక్షలను వెచ్చించి తీసుకువచ్చిన ఈ మిషన్ వినియోగించాలని ఆలోచన ప్రభుత్వ వైద్యశాల అధికారులకు లేదని ప్రజాధనం దుర్వినియోగం అవడమే కాకుండా పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి దీనిని వినియోగంలోకి తీసుకువచ్చి డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను కాపాడాలని అన్నారు. ప్రతి సంవత్సరం కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ వ్యాధితో మృతి చెందడం జరుగుతుందని,ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యశాలలలో బాధితులు ఉన్నారని అన్నారు. సకాలంలో ప్లేట్ లెట్స్ దొరకక నిజామాబాద్ హైదరాబాద్ కి వెళ్లాల్సిన పరిస్థితులు జిల్లా కేంద్రంలో నెలకొని ఉన్నాయని తెలియజేశారు.

## కిష్టాపూర్ గ్రామంలో సోలార్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు..



**కొల్చారం,ఆగస్టు06(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఎంపీ రఘునందన్ రావు నిధులతో సోలార్ సెంట్రల్ లైటింగ్ ప్రారంభించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ శేఖర్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు వడ్ల చంద్రశేఖర్,బూతు అధ్యక్షులు దుర్గప్రసాద్ శేఖర్ బిజెపి కార్యకర్తలు మల్లేశం షేకులు సంతోష్ ఉషయ్య దుర్గగౌడ్ బాబు సత్యనారాయణ ప్రశాంత్,శ్రీను,ప్రవీణ్ కుమార్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎందుకు ప్రారంభం కాలేదు..

**బెల్లంపల్లి ప్రజలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం అందించాలి..**



**బెల్లంపల్లి,ఆగస్టు06(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఎందుకు ఇవ్వడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో నిర్మాణాలు జరుగుతున్నప్పుడు బెల్లంపల్లిలో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే స్పందించి వెంటనే లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలెన్ని..అమలెన్నో ఆలోచన చేయండి

- సాగునీళ్లిమ్మంటే సంక్షేమ పథకాలు చెప్తుండ్లు
- గోదావరిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే
- రైతుల కష్టాలు కాంగ్రెస్సోళ్లకు తెలియదని తేలింది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని,ఆగస్టు06(సూర్యరేఖ):** కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎన్ని హామీలు ఇచ్చిందో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని హామీలు అమలు చేస్తున్నారో ఆలోచన చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..జిల్లాలో తొలిసారి మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి హోదాలో మాట్లాడుతున్న తీరు హాస్యస్పదంగా ఉందన్నారు. వర్షాలకు గోదావరి నుంచి నీళ్లు వృదా పోతున్నాయని,వాటిని బరాజ్‌ల్లో ఆపి రైతులకు సాగునీరు అందించాలని అడిగితే సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. సన్నబియ్యం రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవేవి కొత్త పథకాలు కాదు కదా అని ఆయన ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు సన్నబియ్యం రేషన్‌కార్డులు ఇండ్లు ఇచ్చామని కానీ అసలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేస్తున్నారో మంత్రి తెలుసుకోవాలన్నారు. ఆనాడు రేషన్‌కార్డుదారులకు నాలుగు కిలోల సీలింగ్‌ను ఎత్తివేసి ఆరు కిలోలు చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. నిరంతర ప్రక్రియలా రేషన్‌కార్డుల జారీ జరిగిందని ఆయన గుర్తు చేశారు. మంత్రి పదవిలో గోదావరిఖని,పెద్దపల్లి జిల్లాను ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచన చేయాలే కానీ ఎప్పుడు బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లాలని చూడవద్దన్నారు. రైతుల గురించి ఆలోచన చేసింది ఆనాడు దివంగత నేత వైఎస్సార్ అయితే నేడు కేసీఆర్ మాత్రమేనని కాంగ్రెస్ ఉన్న ఏ నాయకుడికి రైతుల కష్టాలు తెలియవన్నారు. ఈనాడు గోదావరిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వృదాగా నీళ్లు పోతుంటే ఆపాలనే ఆలోచన చేయడం లేదన్నారు. కేవలం ఒక్క పిల్లర్ కుంగిపోతే కేసీఆర్‌ను దోషిగా చేసి కాలం వృధా చేస్తున్నారని అన్నారు. పదేపదే రైతుబంధు ఇచ్చామని చెప్తున్న మంత్రి తాము అధికారంలో ఉన్నప్పుడు 11సార్లు రైతుబంధు ఇచ్చి రైతు ముఖాల్లో ఆనందం చూశామని,ఈనాడు ఏ రైతు ముఖంలో సంతోషం ఉందో చూపించాలని ఆయన అన్నారు. తాము కన్నెపల్లి సందర్శన రాజకీయం కోసం కాదని రైతుల కష్టాలు తెలిసి నీళ్లను ఆపుతారని వెళ్లామన్నారు. ఇప్పటికైనా మంత్రి రైతుల కష్టాలు తెలుసుకోవాలని,రైతులకు సాగునీరు అందించే ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్,జెసిబి,లపై కేసు నమోదు..



**నిజాంపేట,ఆగస్టు06(సూర్యరేఖ)** అక్రమంగా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిజాంపేట ఎస్సై రాజేష్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో గల మల్లన్నసాగర్ కెనాల్ వద్ద మంగళవారం అర్ధరాత్రి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న 3ట్రాక్టర్లు,జేసీబీ,ని స్వాధీనం చేసుకొని డ్రైవర్లు వాహనాల యజమానులపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జై భీమ్ జై రామ్ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు06(సూర్యరేఖ)**స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు తెలంగాణ స్ఫూర్తి ప్రదాత,ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అని జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్ అన్నారు. బుధవారం జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు.నివాళ్ళు అర్పించిన వారిలో ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం,సభ్యులు జి.లేవిరాజ్ ఆగపల్లి నర్సింహా,దావిడ్,గడ్డం సత్తయ్య,నడికూడ యాదగిరి ఎరుకలి రాజలింగం,గోల్కొండ రాములు,శంకరయ్య,బైండ్ల భాస్కర్ సునిగంటి యాదయ్య,బండ్లగూడెం గోపయ్య,ఎం.భీమ్లా నాయక్ కవ్వగూడెం జనార్ధన్,గోల్కొండ నరహరి,ఎడ్లకాడి అనిల్ కుమార్,బర్ల సుమన్ తదితరులు ఉన్నారు.

## జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం




**మంచిర్యాల,ఆగస్టు06(సూర్యరేఖ) :** తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ,తెలంగాణ సంస్కృతి సాహిత బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్,సభ్యులు బట్టు శ్రీనివాస్ రావులు బుధవారం ప్రకటనలో తెలిపారు.సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి,నవ కీర్తి,మహానంది స్వర్ణనంది స్వర్ణ కంకణం, ఐరావతం, కామదేనువు, మయూరి,లైఫ్ టైం అచీవ్మెంట్ లెజెండరీ పురస్కారాలతో సత్కరించి వారి సేవలను అభినందిస్తూ,వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.అర్చకులు జర్నలిస్టులు సామాజిక సేవకులు ఆధ్యాత్మికం రంజు వావిద్యం సాహిత్యం రచన కవులు కళాకారులు సంగీతం నృత్యం భరతనాట్యం కూచిపూడి కోలాటం చిత్రలేఖనం శిల్పం నాటకం జానపదం మిమిక్రీ అవధానం విద్య వైద్యం ఇంద్రజాలం ముఖాభినయం హరికథ బుర్రకథ,ఒగ్గు కథ,రంగస్థల కళాకారులు జ్యోతిష్యం సైన్స్ అండ్ టెక్నాలజీ,వాస్తు,యోగ,డోలక్ హార్మోనియంభజన కళా సామాజిక సేవ క్రీడలు,షార్ట్ ఫిలిం,పర్యావరణ పరిరక్షణ గ్రామీణాభివృద్ధి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 20 వరకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు.హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 28 న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు చరవాణిలో 9985275385, 7382592852 గల నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ..



**ఉప్పల్,ఆగస్టు06(సూర్యరేఖ)** ప్రజాయుద్ధ నౌక కామ్రేడ్ గద్దర్ అన్న రెండో వర్ధంతి సందర్భంగా నెహ్రూనగర్ రామంతపూర్ నందు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...గద్దర్ జీవితం పేద ప్రజలకే అంకితం చేస్తూ చివరి వరకు పోరాడిన వ్యక్తి అన్నారు.ఆయన మంచి కళాకారుడు.పాటల రూపంలో అనేక రకాల విషయాలు తెలియజేసి ప్రజలను చైతన్యవంతంగా మార్చారన్నారు.ఆయన పాటే ఒక తూటా..పాటల రూపంలో ప్రజలకు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన వర్ధంతిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది.అంతే కాకుండా గద్దర్ పేరుతో సినిమా రంగంలో అవార్డులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఆయన లేకపోయినప్పటికీ పాటల రూపంలో ప్రజల్లో ఎప్పుడు బ్రతికే ఉంటారని ఆయన ఆశయాల అనుగుణంగా మేము ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్,భీష్మాచారి గుంటోజు,ఆనందాచారి,కోటేశ్వర్,మునగాల మహేష్,వంశీ మాసగల,గోసుల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ..





**ఉప్పల్,ఆగస్టు06(సూర్యరేఖ)** ప్రజాయుద్ధ నౌక కామ్రేడ్ గద్దర్ అన్న రెండో వర్ధంతి సందర్భంగా నెహ్రూ నగర్ రామంతపూర్ నందు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...గద్దర్ జీవితం పేద ప్రజలకే అంకితం చేస్తూ చివరి వరకు పోరాడిన వ్యక్తి అన్నారు. ఆయన మంచి కళాకారుడు. పాటల రూపంలో అనేక రకాల విషయాలు తెలియజేసి ప్రజలను చైతన్యవంతంగా మార్చారన్నారు.ఆయన పాటే ఒక తూటా..పాటల రూపంలో ప్రజలకు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన వర్ధంతిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది.అంతే కాకుండా గద్దర్ పేరుతో సినిమా రంగంలో అవార్డులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.ఆయన లేకపోయినప్పటికీ పాటల రూపంలో ప్రజల్లో ఎప్పుడు బ్రతికే ఉంటారని , ఆయన ఆశయాల అనుగుణంగా మేము ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్,భీష్మాచారి గుంటోజు ఆనందాచారి కోటేశ్వర్ మునగాల మహేష్,వంశీ మాసగల,గోసుల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోల్కొండ రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం





**రాజేంద్రనగర్,ఆగస్టు06 (సూర్యరేఖ)**బిడ్డకు తల్లిపాలను అందించాలని జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోల్కొండ రాజు కుమార్ ఎడ్లకాడి సూర్యం,లు సూచించారు.ప్రేమావతిపేట్ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. వినోద జయశ్రీ, ఉమారాణి,లత,జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా ప్రాజెక్టు సూపర్వైజర్ గౌరీ వచ్చి తల్లి పాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోల్కొండ రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గోల్కొండ లేవి రాజ్,బర్ల సుమన్,గడ్డం సత్తయ్య,నడికూడ యాదగిరి,ఎరుకలి రాజలింగం,ఆగపల్లి నర్సింహా కవ్వగూడెం జనార్దన్, నరహరి,డేవిడ్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా సిద్ధాంతకర్త ప్రో.జయశంకర్ కి నివాళులర్పించిన రామాయంపేట తాహసిల్దార్ రజనీకుమారి,సిబ్బంది.



**రామాయంపేట,ఆగస్టు06 (సూర్యరేఖ)** తెలంగాణా సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా రామాయంపేట తాహసిల్దార్ రజనీ కుమారి వారి సిబ్బందితో కలిసి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు..స్వరాష్ట సాధన కోసం నిరంతరం పరితపించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు,అసమానతలను ఎత్తిచూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజాలలో.ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు.వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నవీన్ కుమార్ ఆర్ఐ,లు గౌస్, గోపి సుష్మ చంద్రకళ రోజా సునీత సౌమ్య సాయిలు, మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ జ్యోతికి శ్రద్ధాంజలి ఘటించిన రెవెన్యు సిబ్బంది..



**మందమర్రి,ఆగస్టు06(సూర్యరేఖ)** గుండెపోటుతో మంగళవారం మృతి చెందిన నెన్నెల మండలం తహసీల్దార్ జ్యోతి ఆత్మకు శాంతి చేకూరాలని మందమర్రి మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జ్యోతికి నివాళులు అర్పించారు.బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి తహసిల్దార్ జ్యోతి ప్రియదర్శిని మృతికి సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలోని వివిధ మండలాలలో తహసీల్దార్ గా విధులు నిర్వహించి,ప్రస్తుతం నెన్నల్ మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి ప్రియదర్శిని మంగళవారం గుండెపోటుతో తీవ్ర అస్వస్థకు గురై పరమపదించారని తెలిపారు. ప్రజలకు చక్కటి సేవలందించి,ప్రజల మన్ననలు పొందారని,విధి నిర్వహణలో జ్యోతి తనదైన ముద్ర వేసుకున్నారని,ఆమె మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఈ సంతాప సభలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా నౌక గద్దర్ నీ స్మరించుకున్న పాక రవిప్రసాద్



**కామారెడ్డి,ఆగస్టు06(సూర్యరేఖ)** ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్న పాక రవిప్రసాద్ గంగపుత్ర ఈనెల 4వ తేదీన కామారెడ్డిలో పాదయాత్రకు రావడం జరిగింది.పాదయాత్రలో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి భిక్షతన చేస్తూ అంగన్వాడి బజార్లో పోచమ్మ గుడి వరకు పాదయాత్రగా బయలుదేరి పోచమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి తెలంగాణ రావాలని మొక్కులు చెల్లించారు.గద్దర్ తెలంగాణ ఉద్యమం సందర్భంగా మొట్టమొదటి కుల సంఘం తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో 2009లో ఇందిరా పార్కులో ధర్నా చౌక్ వద్ద ధర్నాలో గద్దర్ తో పాల్గొన్న పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి





ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు..
మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,
బీఆర్ఎస్ నాయకులు

**రాజేంద్రనగర్,ఆగస్టు06(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంతోనే ప్రాంత అభివృద్ధి,నిరుద్యోగుల సమస్యలు,నీటి పారుదలలో న్యాయం జరుగుతుందని గుర్తించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ పునరుద్ఘాటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని అని ఆయన వ్యాఖ్యానించారు.బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త,ఆచార్య శ్రీకొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ముఖ్యనాయకులతో కలిసి జయశంకర్ కు నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.

తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్‌కు అనునిత్యం అండగా ఉంటూ.. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని వ్యాఖ్యానించారు. జయశంకర్ సార్ తెలంగాణ ఉన్నత విద్య, తెలంగాణ ఉద్యమంలో చెరగని ముద్ర వేసినట్లు తెలిపారు.ఆయన స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్ కు అనునిత్యం అండగా ఉంటూ,తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని వివరించారు.రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందన్నారు. దీనికి తెలంగాణ వాదులందరూ కంకణబద్ధులై ఉంటారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,సీనియర్ నాయకులు రాముయాదవ్,సోమ శ్రీనివాస్ గుప్తా రాజేష్ యాదవ్,ఏడ్లకాడి సూర్యం జగదీష్,జీ రాజు ఈర్లపల్లి ప్రవీణ్ వెంకటరమణ ఆర్ కుమార్ జగన్ బాలరాజు దుర్గా ప్రసాద్ సునీల్ మల్లేష్ ప్రవీణ్ సన్నీ కార్తీక్ రాజు,అనిల్ కుమార్ జనార్ధన్ నరహరి సుమన్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలమండలి ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు06(సూర్యరేఖ)**ప్రొఫెసర్ జయశంకర్ నేటి యువతకు ఆదర్శనీయుడని జలమండలి ఎండీ.అశోక్ రెడ్డి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుక ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డిమాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించినస్వా ప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈఎన్సీ,డైరెక్టర్ ఆపరేషన్స్-2 ప్రవీణ్ కుమార్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్,ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎంలు,జీఎంలు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**మందమర్రి,ఆగస్టు06(సూర్యరేఖ)** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్ అధ్యక్షతన బుధవారం పట్టణంలోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయం ముందు ఆచార్య కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ హాజరై మాట్లాడుతూ..జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,స్వరాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు,వార్డు అధ్యక్షులు,యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు,మహిళ నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ కృషి





మణికొండ భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ



**మణికొండ,ఆగస్టు06(సూర్య రేఖ) :** మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మణికొండ భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. మణికొండ బిఆర్ఎస్ పార్టీ నెక్నాంపూర్ పెద్ద చెరువు చుట్టూ ఉన్న జనావాసాలలో నివసిస్తున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం పర్యటించారు.హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రికార్డుల ప్రకారం 400 ఏళ్ల పై చిలుకు ఘన చరిత్ర కలిగిన కులికుతుబ్షాల కాలం నాటి నుంచి ఉన్న 99 ఎకరాల నెక్నాంపూర్ ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువు ప్రస్తుతం పూర్తిగా మణికొండ మున్సిపల్ పరిధిలో నివసించే లక్షలాది ప్రజలు విసర్జిస్తున్న మురుగునీటితో నిండి పోయిందన్నారు.చెరువు చుట్టుపక్కల వేలాది జనావాసాలలో నివసిస్తున్న ప్రజలకు సంబంధించిన మురుగు నీరు కూడా ఇందులో చేరడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిదేనన్నారు. గత ప్రభుత్వం 2022 లో సర్వే నెంబర్ 32 నుంచి 44 వరకు ఉన్న ప్రభుత్వ ఆధీనంలో ఉన్న శిఖం భూముల్లో పది ఎకరాలు మురుగునీటి శుద్ధి వ్యవస్థను నిర్మించాలని,చెరువును అభివృద్ధి చేయాలని సదుద్దేశంతో రూ.22 కోట్లు మంజూరు చేశారు.కానీ ప్రణాళిక లోపమో లేక అధికారుల తప్పిదమో తెలియదు కానీ మురికినీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించాల్సిన చోట కాకుండా తరలించి జనావాసాలకు దగ్గరగా నిర్మించడానికి ప్రయత్నించగా స్థానికులు వ్యతిరేకించారు. ఇప్పటికే చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ కొంతమేర ఆక్రమణకు గురైందన్నారు. అన్నిటికన్నా దురదృష్టకర విషయం ఏంటంటే మంజూరైన రూ.22 కోట్లలో దాదాపు రూ.8 కోట్లు వెచ్చించి అక్కరకు రాని చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం,చిన్న చిన్న బ్రిడ్జిలు కొంతమేర భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడం జరిగిందన్నారు.కాకపోతే ప్రస్తుతం మణికొండ మున్సిపల్ పరిధిలో నివసించే లక్షలాది ప్రజలకు చెందిన మురుగునీటితో పాటు పెద్ద చెరువు మొత్తం చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రభుత్వ సొమ్ము వృధా ప్రయాసగానే మిగిలిందన్నారు.ఐదు సంవత్సరాల పరిపాలనా కాలంలో పెద్ద చెరువులో చేరుతున్న మురుగు నీటిని,పెద్ద చెరువు నుంచి మూసికి పోయే మురికి నీటి వ్యవస్థను అభివృద్ధి పరచడం కోసం కౌన్సిల్ సమావేశాల్లో చర్చించకపోవడం,అప్పటి ప్రభుత్వ దృష్టికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని తెలియజేయకపోవడం అత్యంత శోచనీయమన్నారు.కావున ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మూసీ నదిని శుద్ధిచేసి అభివృద్ధి చేయాలని ప్రణాళికా రచించిన కారణంగా ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువులో కలుషిత డ్రైనేజ్ నీరు కలవకుండా శుద్ధి చేయడం లేక మురుగునీరు చెరువులో చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పర్చి మురికి నీటిని నేరుగా మూసి దగ్గర కలిపే విధంగా చర్యలు చేపట్టి స్థానిక ప్రజలను మురికి నీటి నుండి వచ్చే దోమల బెడదతో డెంగ్యూ,మలేరియా రోగ పీడితులు కాకుండా,ఆ దుర్వాసన భరించలేక పిల్లలు వయోజనులు అనారోగ్యం పాలవకుండా చూడాలని స్థానిక ప్రజలు వారి ప్రజాభిప్రాయం తెలుపుతున్నారు.కావున సమస్యల నుంచి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మారావు మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్, మహమ్మద్ ఆరిఫ్,యాలాల కిరణ్ సుమనళిని సుమన్,షేక్ ఆరిఫ్ బాబురావు కందాడ ప్రవీణ్ కుమార్,తిరుపతి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మంథని రెనె హాస్పిటల్ లో పిడియాట్రిక్ సేవలు

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు రేనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి



**మంథని,ఆగస్టు06(సూర్య రేఖ):** మంథనిలోని రెనె హాస్పిటల్ లో గురువారం నుంచి ప్రముఖ పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ సత్యంబాబు (సత్యంబాబు హాస్పిటల్,గోదావరిఖని వారిచే) ప్రతి మంగళవారం గురువారం ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు వైద్య సేవలు అందించనున్నట్లు రెనె హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి తెలిపారు.మంథని చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రెనె హాస్పిటల్‌లో జనరల్ ఫిజిషియన్ ద్వారా 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు ప్రతినెల రెండు సార్లు సేవలు అందించనున్నారని తెలిపారు.చిన్నపిల్లల వైద్య సేవల కొరకు పీడియాట్రిక్ విభాగాన్ని ప్రారంభించనున్నామని,ఆరోగ్యమే మహాభాగ్యం అనే దృష్టితో,మంథని ప్రాంతానికి చెందిన ప్రజలందరికీ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వస్తునట్లు వారు తెలిపారు.

# రేషన్ కార్డుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!

**కనీస ప్రోటోకాల్ పాటించకుండా రేషన్ కార్డుల పంపిణీ..**

**వేల సంఖ్యలో దరఖాస్తులు చేస్తే అర్హులను పక్కన పెట్టి కాంగ్రెస్ వారికే కార్డుల పంపిణీ..**

**స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్న.?**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై విరుచుకుపడ్డ**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,**

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు06(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తామంటూ సామాన్య ప్రజలందరినీ మోసం చేసిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాల పేరిట మభ్యపెట్టడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని ఆయన విమర్శించారు.సంక్షేమ పథకాలను కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పంచుకుంటూ సామాన్య ప్రజలకు మొండి చేయి చూపారని ఆరోపించారు.గత మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తే కనీసం స్థానిక డివిజన్ కార్పొరేటర్ అయిన తనకు సమాచారం ఇవ్వకపోవడం ఏంటని విస్మయం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలనపై,స్థానిక ఎమ్మెల్యే,అధికారులపై ఘాటైన వ్యాఖ్యాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గుట్టుచప్పుడు కాకుండా స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారని,తన వెంట ఉన్న వారికే ప్రాధాన్యతను ఇస్తూ సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నారని మండిపడ్డారు.మంత్రి శ్రీధర్ బాబు ఇంత దూరం వచ్చి రేషన్ కార్డులను పంపిణీ చేసినప్పుడు కనీసం ప్రోటోకాల్ ప్రకారం తనకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు.ఇదంతా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రగా ఆయన అభివర్ణించారు.ఇలాంటి కుట్రలతో స్థానికంగా కాంగ్రెస్ ఆధిపత్యాన్ని పెంచుకుంటూ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నట్లు మండిపడ్డారు. రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలో 21737 వేల మంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకుంటే కనీసం 347 లబ్ధిదారులకు కూడా రేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోఛనీయమన్నారు. రేషన్ కార్డుల పంపణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలా నిర్వహించుకోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అధికారులను ఆయన నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ప్రతిపక్షాలను ఎలాగైనా ఇబ్బందులకు గురి చేయాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అధికారులను నిలదీస్తామని భయంతోనే తమను,ఇతర ప్రతిపక్ష నాయకులను రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానించలేదని వ్యాఖ్యానించారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరును,ఎమ్మెల్యే పైశాచికత్వాన్ని గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని,అందరినీ సమన్వయం చేసుకొని ప్రభుత్వంపై బీజేపీ తరపున పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

# సింగరేణి యాజమాన్యానికి కార్మికుల ప్రాణాలు పట్టవా..?

**ఒకే కుటుంబం,ఒకే గమ్యం,ఒకే లక్ష్యం అనే నినాదానికే పరిమితమా..?**

**కార్మికుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వాలకు పట్టింపు ఏది..?**

**ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టాలి**

**సిపిఎం ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా**

**సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**






**మందమర్రి,ఆగస్టు06(సూర్యరేఖ)** సింగరేణిలోని మందమర్రి,శ్రీరాంపూర్,బెల్లంపల్లి ఏరియాలలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న పర్మనెంట్,కాంట్రాక్టు కార్మికులు విధి నిర్వహణలో అనేక ప్రమాదాలు జరిగి మరణించడం,గాయలపాలు అవుతున్నప్పటికీ రక్షణ చర్యలు చేపట్టడంలో సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందర నిరసన వ్యక్తం చేసి ధర్నా చేపట్టారు.అనంతరం సింగరేణిలో రక్షణ చర్యలు చేపట్టాలని కార్మికుల పని స్థలాలను సౌకర్యాలు మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కు అందజేశారు. అనంతరం సంకేరవి మాట్లాడుతూ..సింగరేణి సంస్థను లాభాలబాటలో నడిపిస్తున్న కార్మికుల ప్రాణాలను కాపాడడంలో మాత్రం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.బొగ్గు ఉత్పత్తి లాభాలపై చూపిన శ్రద్ధ కార్మికుల ప్రాణాలను కాపాడటంలో,రక్షణ వ్యవస్థను పటిష్టం చెయ్యడంలో చూపడం లేదని రక్షణ సూత్రాలను యాజమాన్యం పాటించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశాల్లో కార్మికుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని,కాల పరిమితి నిండిన చెడిపోయిన యంత్రాలతో పని చూపిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.గని ప్రమాదాలు కారణాలు రక్షణ వ్యవస్థ పని తీరుపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని,జాగ్రత్తల కోసం తక్షణమే అన్ని పర్మనెంట్,కాంట్రాక్టు యూనియన్లతో,నిపుణులతో,సీనియర్ కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రమాదాలకు బాధ్యులుగా స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలనీ,డీజీఎంఎస్ తో జరిగే త్రిసభ్య కమిటి సమావేశంలో అన్ని కార్మిక సంఘాలను కాంట్రాక్టు కార్మిక సంఘాలను పిలవాలనీ,ప్రతి షిఫ్ట్ లో సెఫ్టీ అధికారులను నియమించి,పని ప్రదేశాల్లో పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవాలనీ ప్రతి విభాగం వద్ద ప్రాథమిక వైద్యంతో పాటు,అంబులెన్స్‌లు స్ట్రేచ్చర్లు ఆక్సిజన్,ఫస్ట్ ఎయిడ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య నిపుణులతో పాటు తగినంత సిబ్బందిని నియమించాలనీ,ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ తో పాటు డాక్టర్లను ప్రమాదం జరిగిన ప్రాంతానికి పంపించాలనీ కార్మికుల రక్షణ సంక్షేమానికి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్,బోడెంకి చందు,జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ గోమాస అశోక్,సామల ఉమారాణి నాయకులు దాగం శ్రీకాంత్,మహేందర్,సిడాం సమ్మక్క,బి రమాదేవి,నిర్మల,సిడాం జంగుబాయి,కె రాజేశం రాజలింగు,పోశం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**మందమర్రి,ఆగస్టు06(సూర్యరేఖ)**తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని అని స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు స్వరాష్ట్ర స్ఫూర్తి ప్రదాత,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఊపిరిగా బతికిన అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికై తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి.రాజేశ్వరి రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్,సీనియర్ అసిస్టెంట్లు బి శ్రీనివాస్,డి మహేష్,జూనియర్ అకౌంటెంట్లు వెంకటేష్,శ్రీకర్,జూనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్,పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్,పర్యావరణ ఇంజనీర్ ఎం గోపికృష్ణ,డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు,హెల్త్ అసిస్టెంట్ ఎంఎ సమీర్,ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**మంథని,ఆగస్టు06(సూర్య రేఖ):** మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,సామాజిక సేవకులు,అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ అంకరి కుమార్ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో సభ్యులందరూ అధ్యక్షుడు కుమార్ జన్మదిన వేడుకలను వైభవంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అధ్యక్షులు అంకరి కుమార్ మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ సభ్యులు తనపై చూపించిన ప్రేమ ఎంతో ప్రత్యేకమైనదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య,ఉపాధ్యక్షులు బర్ల సంపత్ కోశాధికారి తగరం రాజు,సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి,కొమురోజు చంద్రమోహన్ అంకరి ప్రకాష్,కంది కృష్ణారెడ్డి,పెండ్యాల రామ్ కుమార్,లక్కాకుల నాగరాజు బాసాని సాగర్,బండారి సమ్మయ్య,కేసారపు రవి,ఒజ్జల శ్రీనివాస్,దొరగొర్ల రవీందర్,రావుల తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా బతికిన మహనీయుడు జయశంకర్ సర్..

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు 06(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ సర్ జీవితం తెలంగాణకే అంకితం చేశారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని జయశంకర్ సార్ చిత్రపటానికి శీలం తిరుపతిరెడ్డి, మాడపాటి కిషోర్ కుమార్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా బతికిన మహనీయుడు జయశంకర్ సర్ అని కొనియాడారు.తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు,మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన సిద్ధాంతకర్త జయశంకర్ సర్.పుట్టుక నీది, చావు నీది,బతుకంతా తెలంగాణది అని నమ్మి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు జయశంకర్ సర్.తెలంగాణ సమాజాన్ని ఉద్యమ బాటలో నడిపిన గొప్ప వ్యక్తి జయశంకర్ సర్ అని పేర్కొన్నారు.



# అనుష్క శెట్టి 'ఘాటి'.. ట్రైలర్ వచ్చేసింది!

అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన ఘాటి ట్రైలర్ చూస్తే గంజాయి నేపథ్యంలో ఈ కథను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. 'ఘాట్లలో గాటీలు ఉంటారు సార్' అనే డైలాగ్‌లో ట్రైలర్‌ను ప్రారంభించారు. ట్రైలర్ చూస్తే అనుష్క మరోసారి అరుంధతి తరహాలో రౌద్రంగా కనిపించింది. ట్రైలర్ చివర్లో 'సీతమ్మోరు లంక దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు గానీ' అనే డైలాగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. కాగా.. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రటించారు. ఇప్పటికే పలుసార్లు వాయిదా పడిన ఈ సినిమా వచ్చేనెలలో థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీని తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాకు నాగవెల్లి విద్యాసాగర్ సంగీతమందిస్తున్నారు.

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త




# నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే



బెట్టింగ్ యాప్ కేసు విచారణలో భాగంగా అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యలయం ముందుకు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విచారణ ముగిసింది. బెట్టింగ్ యాప్స్‌పై ప్రచారం కేసులో దాదాపు నాలుగున్నర గంటలపాటు విచారణ జరుగగా.. ఈ యాప్స్‌లో ప్రమోషన్స్‌లో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఈడీ విజయ్‌ను విచారించినట్లు సమాచారం. అయితే ఈ విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియా ముందుకు వచ్చి మాట్లాడాడు. బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే. గేమింగ్ యాప్‌కి, బెట్టింగ్ యాప్‌కి అసలు సంబంధమే లేదు. రెండు వేరు వేరు. గేమింగ్స్ యాప్స్ అనేవి కంప్లీట్‌గా లీగల్. సుప్రీం కోర్టుచే గుర్తించబడినవి. ఇవి టాక్స్ కడతాయి. జీఎస్‌టీ ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఉంటాయి. నా బ్యాంకు లావాదేవీల వివరాలన్నీ ఈడీకి సమర్పించా. నేను ప్రమోట్ చేసిన %ూ%23 యాప్ తెలంగాణలో ఓపెన్ కాదు. నేను లీగల్ గేమింగ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశా. దానికి సంబంధించిన ఒప్పందం వివరాలన్నీ ఈడీకి సమర్పించాను అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే ప్రకాష్ రాజ్‌ని ఈడీ విచారించగా, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మిలకు కూడా నోటీసులు జారీ చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).

# 'వార్2' నుంచి పార్టీ సాంగ్ అప్‌డేట్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వార్ 2'. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా ఈ సినిమాకు నిర్మిస్తుండగా.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి డ్యాన్స్ చేసిన సలామ్ అనాలి అనే పాట అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ పాటకు సంబంధించిన అప్‌డేట్‌ను రేపు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.





# నాని అభిమానులు బీ రెడీ.. సర్‌ప్రైజ్ వచ్చేస్తోంది..!

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం పీక్ స్టేజ్‌లో ఉన్నారు. వరుస విజయాలతో జోరుగా దూసుకెళ్తున్న నాని, క్రేజీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటూ తన రేంజ్‌ను మరింత పెంచుకుంటున్నాడు. రీసెంట్‌గా హిట్-3 తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నాని, ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లను ఖాతాలో వేసుకున్నాడు. దసరా తో మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్న నాని, తర్వాత హాయ్ నాన్న తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను మెప్పించాడు. ఆ వెంటనే వచ్చిన సరిపోదా శనివారం తో మరో సక్సెస్‌ను అందుకున్నాడు. ఇప్పుడు హిట్-3 తో వరుసగా నాలుగో విజయం సాధిస్తూ తన సత్తా చాటాడు. ప్రస్తుతం ప్యారడైజ్ అనే భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా, నాని కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. 2026 మార్చి 26న విడుదలకు సిద్ధమవుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే లీక్ అయిన నాని లుక్‌కి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ సినిమాతో మరో హిట్ ఖాయమనే అంచనాలు నెలకొన్నాయి. టాలీవుడ్ టైర్-2 హీరోలలో నాని ఇప్పుడు ప్రత్యేకంగా నిలిచారు. బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తూ, వరుస హిట్స్‌తో తన మార్కెట్‌ను భారీగా పెంచుకున్నారు. ఓవర్సీస్ మార్కెట్‌లోనూ మిలియన్ డాలర్ క్లబ్‌ను పలుమార్లు తాకిన నాని, అక్కడ కూడా బలమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నాని సినిమాలకు "మినిమమ్ గ్యారంటీ" అనే ట్యాగ్ ఏర్పడినట్టు అయ్యింది. ఈ స్థాయికి నాని చేరినదానికి ప్రధాన కారణం అతని స్క్రిప్ట్ సెలెక్షన్. భావోద్వేగాలకు పెద్దపీట వేసే కథలు, కంటెంట్‌తో పాటు కమర్షియల్ అంశాలను కూడా సమతుల్యం చేస్తూ సినిమాలను ఎంచుకుంటున్నాడు. శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న 'ది ప్యారడైజ్' పై అతిభారీ హైప్ క్రియేట్ అయింది. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆగస్టు 8న రిలీజ్ చేస్తున్నట్లో ఓ కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలియజేశారు. తుపాకుల రాజ్యంలో నాని ఎలాంటి విస్ఫోటం సృష్టించి ఆ రాజ్యానికి మకుటం లేని మహారాజుగా ఎదుగుతాడా.. అనే విధంగా ఈ కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ తీర్చిదిద్దడం విశేషం.. ఈ చిత్రంలో రాఘవ్ జుయాల్, సోనాలీ కులకర్ణి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,